UNIVERSAL LIBRARY
OU_204705
UNIVERSAL LIBRARY

శ్రీమత్పరదేవతాయైనమః

# పాండవరాజసూయము

తిరుపతి వేంకటేశ్వరప్రణీతము.

అభినవసరస్వత్యనుబంధము

మొదటికూర్పు ౧౦౦౦ ప్రతులు.

1921 సం.

చంద్రికాముద్రాక్షరశాల,

గుంటూరు.

కాపీరైట్ ] [ ౭ అణాలు.

# ఉపోద్ఘాతము

చదువరులారా !

ఈ "పాండవరాజసూయ" మను చిన్న నాటకమున శిశుపాలవధ రూపమగు నితివృత్తము తగుపాటి మార్పులతోఁ బ్రస్తావింపఁబడినది. ఇతర నాటక ప్రస్తావనలకును దీనికిని జాలభేదము కలదు. ఈయపూర్వ ప్రస్తావనయందలి విశేషమును దజ్ఞులవలన నెఱుఁగఁదగు, నేను బందరు హైస్కూలులోని యాంధ్రపండితస్థానమును వదలికొని స్వగ్రామమునకు వచ్చుదినములలో రచింపఁబడిన దగుటచే నిదియిప్పటికి సుమారుగా నైదువత్సరముల క్రిందటనే ముద్రితము కావలసియున్నను ననేక కారణములచే నింతవఱకుఁ బ్రకటితము కాదయ్యె. ఆలస్యమునకుఁగల కారణములలో ముఖ్యకారణమిటీవల ముద్రణవిషయమున మాకు సంభవించిన పాలుమాలికయే యని మా చదువరు లరయఁగలరు. దీని యుపోద్ఘాత మింతకన్న విస్తరింపవలసినది కాకున్నను ప్రస్తుతము నిర్వ్యాజముగా నన్ను నెలకు 25 రూపికలవంతున నొసఁగి గౌరవించుచున్న శ్రీ శ్రీ రావు రామయాంబా రాజ్ఞీమతల్లికం గూర్చియు వీరిసోదరులును వీరికిట్టియశస్కరములగు మహాకార్యములకు మార్గప్రదర్శకులును, ఆంధ్రభాషా నిత్యపోషకులునునగు శ్రీ శ్రీ చెలికాని లచ్చారావుగారిం గూర్చియుఁ గొంతయేని ప్రశంసింపకుండుట కృతజ్ఞలక్షణము గాదని యెంచి యేతద్రచన చాలఁగాలము నాఁటిదే యైనను బ్రచురణము నాఁటికి వీరికిని నాకును బాల్యపాలక సంబంధమునుపడుటచేఁ గొంత ప్రస్తావించుచున్నాఁడను.

(కామేశ్వరీశతకమునుండి)

మ॥ నరనాథుల్ పలుమంది మిత్రులయి యున్నంగాని తత్సన్నిధి
స్థిరవాస మ్మొనరించునట్టిపని నాచేఁగాదు నీవంటి స
త్కరుణాశాలిని పెంపఁగాఁ బెరిగి విద్యాబుద్ధులన్నేర్చునేఁ
బరులన్నిత్యముఁ గొల్చు టొప్పగునె యంబా? దేవి? కామేశ్వరీ!

(సుదక్షిణ నుండి)

ఉ॥ ఎందఱొ రాజులుండిరి యహీనులు నాయెడఁ బేర్మిభక్తియున్
వినమ్రతనంబు గల్గిన వివేకులు; వారలయొద్దనుంటినే?
గందరగోళమైన మదిగల్గిన వాఁడ స్వతంత్రుఁడన్ జిదా
నందుఁడ నే నొకానొకని నాయకుఁగా వరియించి యుందునే॥

పై పద్యములయందలి నాయభిప్రాయమునకించుకయు మార్పు లేనిపద్ధతిని శ్రీలచ్చారావుగారు నాకీపోషణభృతకము నేర్పఱిచి వారి సోదరీమతల్లికకుఁ గృతయుగదాతృత్వపదవిని సమర్థించిరని వ్రాయుచున్న నావ్రాఁతవలన సర్వమును విజ్ఞలోకమునకు సుస్పష్టమే గావున దీని నిఁకవిస్తరింపక యీరాజ్ఞిం గూర్చి యొకపద్యముదాహరించుచున్నాఁడను.

క॥ కోలంక వీరవరముల
నేలుజమీందారురాలు హితమతిఁగో నేఁ
డాలంబముగుచు గవిఁగో
ద్వేలున్ బోషించుచుండె వెంకటశాస్త్రిన్॥

ఈపద్యము మాతిరుపతిశాస్త్రి తుట్టతుదిదినములలో రచింప మొదలిడిన "ప్రభావతీ ప్రద్యుమ్న" నాటకపుఁ బ్రస్తావనలోనిది. అందలి—

కవికుత్కీలున్ బోషించుచుండెఁ దిరుపతిశాస్త్రిన్॥

అనునది ప్రకృతోచితముగా నిందు మార్పఁబడినది. ఇందలి కోలంక వీరవరగ్రామములు పిఠాపురమునకు సమీపమునందలివి. శ్రీశ్రీ పోలవరపు జమీందారుగారు స్వర్గతులైన పిమ్మట మాతిరుపతి శాస్త్రి రెండు వత్సరములు జీవించియుండెను. ఆకాలమున నతనిని సబహుమానముగ రప్పించి సర్వవిధముల నాదరించి పోషించిన వారీ రామయాంబారావుగారే, ఇటీవల నాతని కుటుంబమునకు వత్సరమొక్కటికి నూటపదియాఱులవంతున శాశ్వతవార్షికము నేర్పఱిచిన

దయావతి యీపతివ్రతాతిలకమే, ఆయీయంశములు నాచే నీమధ్య రచింపఁబడిన "దివాకరాస్తమయమున" విస్తరింపఁబడి యుండుటచే యిందింతతో ముగింపఁబడుచున్నది. ఇంతదనుక మాగ్రంథములలోని పీఠికలలో నిరువురపేరులును నుండుట మీరు చూచుచున్నారు, ఆగ్రంథములలోఁ గొన్ని యుభయరచితములైనను గొన్ని యీనాటకముంబలె బ్రత్యేకరచనలును గావు, ఏమైనను నుభయనామములు నుండుటయే మీరెఱుంగుదురు, ఇపుడా శ్రీవరు భంగముగలిగించిన భగవంతుని వైదికీవ నునుచు నేనొక్కఁడనే చేవ్రాలుచేయుచు నీయుపోద్ఘాతమును ముగించుచున్నాఁడను.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, శతావధాని.

# ఇందువచ్చు పాత్రములు.

౧ సహదేవుఁడు

౨ శిశుపాలుఁడు

3 ధర్మరాజు

౪ భీముఁడు

౫ అర్జునుఁడు

౬ నకులుఁడు

౭ భీష్ముఁడు

౮ నారదుఁడు

౯ శ్రీకృష్ణుఁడు

౧౦ నందికేశ్వరుఁడు

# తప్పొప్పులు.

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 3 | 7 | డై | ఢై |
| 3 | 12 | దీక్షు | దీక్షా |
| 7 | 8 | పం | వం |
| 7 | 4 | చిన | బిన |
| 7 | 9 | లెఱుంగ | వెఱుంగ |
| 7 | 11 | ద్రుంప | ద్రుంగ |
| 8 | 18 | లేఁడి | లెండి |
| 8 | 14 | చ్ఛర | చ్చర |
| 8 | 20 | కెవ్వఁడో | కెప్పుడో |
| 8 | 24 | చల్లగా | చల్లఁగా |
| 11 | 19 | టుల్ | టిల్ |
| 12 | 5 | కాలు | కాలి |
| 12 | 16 | తిగు | తిఘు |
| 13 | 14 | తొందర | తొందరగా |
| 14 | 20 | ల్లనంత | ల్లంతన |
| 15 | 9 | కట్టిఁడుల్ | కట్టిఁడుల్ |
| 15 | 26 | తక్షణ | తత్క్షణ |
| 16 | 9 | మది | మధి |
| 17 | 21 | ధా | థా |
| 18 | 2 | ఢైర్య | ధైర్య |
| 19 | 15 | నవ్వఁగు | నవ్వఁగ |
| 21 | 15 | లెట్టి | లెన్ని |
| 22 | 16 | బెరిగ | బెరిఁగ |

శ్రీమత్పరదేవతాయైనమః

# పాండవరాజసూయము.

(తిరుపతి వేంకటీయము)

చ॥ సాంబుఁడు నాగభూషణుఁడు చారుతరాప్రతిమానగాత్ర భా
స్వరుఁ డురుగాన నాట్యముఖ సర్వకళానిలయుండు భూతివి
స్ఫురితుఁ డుమాంబికుం డిల నిజబోధసుధామయుఁ డొప్పుచుండు శ్రీ
హరి హరిచింతనామృత సమర్పితనైజమనఃప్రచారుఁడై॥ ౧

మ॥ అనుసంధ్యమ్మును నాటఁ డాడు సుమనోహస్తధ్వనుల్ పెల్లుగాఁ
దనరన్ భృంగిముఖుల్ సహాయులుగ సాంద్రంబైన యానందమున్
గనువారల్ భజియింప నాత్మ నను భాగస్థాయిసర్వప్రజా
బుధు ల్గీతామృతసారసారపదలచేఁ బోషించి రక్షించుచున్॥ ౨

ఉ॥ ఆతఁడు నాట్యమాడు సమయమ్మునకయ్యెడ కేగుదెంత్రు పరి
ఖ్యాతులు మాతల్లజులు గణ్యులు సిద్ధులు సాధ్యులప్సర
శ్శ్రితకాననల్ మొదలు; సేవకు లిట్లరుదెంచు వారిసం
ప్రీతమనస్కులన్ సలుపఁ బ్రీతిహరిం గొలుచు నాతఁడామచున్॥ ౩

ఉ॥ అశ్వపుధాటియో? జలధరార్భటియో? యనుభంగి భృంగి వి
శ్వేశ్వరుఁ "డౌనె?మే?" లనుచు నెంతయు మెచ్చ మృదంగమూని తా
విశ్వవిచిత్రవాద్యమున వేడ్క ఘటింపఁగ నాగభూషణుం
డీశ్వరుఁ డాడి పాడునట? యెవ్వరలారు నుతింపనేర్తురో॥ ౪

తే॥ గీ॥ ఇట్టు లనుసంధ్యమును నాట్యమొలమి సలిపి
ముక్తి ప్రీత్యర్థ మొనరించు మూర్తిఁ గాంచ
నితర దైవతములకన్న నితని నెల్ల
సుమనసులు వచ్చి సేవింపఁ జూచుచుండ్రు॥ ౫

చ॥ జరిగె ననంతకాలమిటు స్వాదుతరాప్రతిమానగానమా
ధురియును దాండవంబు గనుఁదోరముగాఁ గనువారి మానసాం

తరముల నాటికిఁ; నతని తత్త్వమెఱుఁగని వారుగూడ వ
త్తురు కనిపోదురందుఁ దటితో నతఁడాడుచుఁ బాడుచుండఁగన్ ॥ ౬

వ॥ అమ్మహోదేవుం డిట్లనుసంధ్యంబును శ్రీహరి భక్తితత్పర త్వమ్మునఁ దన విద్యాతిశయమ్ము సఫలమ్మొనర్చుచుఁ దాండవానంత రమ్మున నొకట సభాస్తారులం గాంచి యిట్లనియె॥ ౭

శా॥ ఈసంధ్యోలగవేళలిమ్మై వినుత మే నిష్ఠాదువాక్యమ్ములు
త్థానైకాదశి వచ్చుచున్నది హరిన్ దత్కాలమందర్చనా
ధీరుల్ జేసినవారల న్నిరతముల్ దీవ్యన్మహోవైభవా
నూనాముత్రికర(తసౌఖ్యములు చెందుల్ డిందుసర్వాఘముల్ ॥ ౮

శా॥ ఇందన్కల్ శయనించియున్న హరి నాఁడీక్షించు నందమ్ములో
కందమ్ములొవ్వికసింపఁజేసి జగమా కంజాక్షునా వేళ నా
నందమ్ముప్పతిలల్ యజించుటదిసం ధానించుఁ బున్నెంపుఁది
న్నెం దై వారఁగఁజాలుభాగ్యము నమంగీభూత సామ్రాజ్యముల్ ॥ ౯

క॥ తులసీబృందావనమున
నలఘుల్ లక్ష్మీసనాథు హరిదినమునఁబూ
జలు కార్తీకమునఁ జేసెసి
సలలితమతి శాలికొక్క సౌఖ్యము కొదవే॥ ౧౦

శా॥ నేనేమో? “పరతత్త్వమంచు మదిలోనిక్కమ్ము మిగొల్తురున్
ధ్యానింత్రిమహనీయు నేఁ గొలుతు సత్యమ్ముగ్ మహాభాగుఁడా
శ్రీనాథుండుమదీయ నాట్యకలనా సేవ్యం దెలుంగుంగ వి
జ్ఞానాంభోనిధియాతఁ; డాతనికి నిచ్చల్ పూజ సేయందగున్॥ ౧౧

మ॥ ప్రతిసంవత్సర కార్తికమ్మునను దత్పాదాంబుజమ్ముల్ సుమ
ప్రతతిన్నే యజియింతుఁగాని “యిటుసల్పంబోలు” నంచున్ భవ
న్మతికెక్కన్ వచియింపలేదెపుడు సమ్యాసంపుఁడీయోఁడు న
త్కృతులన్ శ్రీహరినుత్సవాదులఁగడున్ దేదీప్యమానమ్ముగన్”॥

వ॥ నావుడుఁ బరమభక్తులగు సభాసదులు కరమ్ములు మొగిచి యిట్లనిరి. స్వామీ? యేము కూయందుంబలె శ్రీహరియందును భక్తు

లమృత దారాధనమ్మునకై యింతనొక్క సెలవీయంబనిలేద, తప్పక
యట్ల యొనరించెదము, కాని కొండొక విజ్ఞాప్యంబుగల దయ్యది యా
లింపం బ్రార్థించెదము. కార్తికైకాదశినాఁడు స్వామి. మేల్కొందు
రనికదా? సెలవిచ్చితిరి, నాకేదినమ్మున నెచట శయనించియుండినది
యు, నాశయనమ్మునకుఁ గతమ్మును వచించి మామనమ్ములు నిస్సంశ
యమ్ములుగాఁ జేయవలయునాఁగ నాగభూషణుండిట్లను॥ ౧౩

క॥ వినుఁడాషాఢైకాదశి
ననఘుఁడతఁడు బోధమూర్తి యహితల్పమునన్
వననిధిని యోగనిద్రన్
గొని విద్యాస్ఫూర్తి మెఱయఁ గొమరారుఁ జూఁడీ॥ ౧౪

కం॥ కార్తిక శుద్ధైకాదశి
నార్తిహరుం డతఁడు త్రిభువనావన దీక్షా
స్ఫూర్తిన్ మేల్కను సువ్రత
వర్గుల కానాఁడు మిగులఁ బావనమరయన్॥ ౧౫

ఉ॥ కావున నాఁటి పూజ త్రిజగమ్ములకే నెఱిఁగింప నెంచి స
ద్భావనులైన మీకడ ముదమ్మున నేఁడు వచించితిన్ మహా
ధీవిభవుండు శ్రీకరుఁడు దివ్యమహామహితుండు మీదుసం
భావన కర్హుఁడే నెఱుఁగువట్లును దెల్పితి నల్గొనర్పుఁడీ॥ ౧౬

చ॥ అనవుడుఁ దత్సభాసదులు హస్తము లెత్తిరి యెల్లవారు మే
లనిరి "సెబాస్సెబా" సనుచు నాడిరి పాడిరి యేమిచెప్ప నా
ఘనుల హాళాహళుల్; పిదపఁ గాలగళుండల వారి శ్రద్ధకున్
మానసమందు మెచ్చుచును మరల మాటయెదో వినఁబడ్డయట్టులై॥ ౧౭

మ॥ "ఎవఁడా బుస్సలుకొట్టు నాతఁ"డని తానెల్లన్ విలోకించి యం
దెవఁడున్ గానఁగ రానిఁ జిచ్చువడి మోమేవంత్రిమో వంచున
ద్దవలోకించె నిజాంగసంగతు నహీన్ బ్రారబ్ధకోపానల
స్ఫవిరాస్యున్ నయనాంతరుద్గళదమందస్ఫార దావానలున్॥ ౧౮

క॥ అప్పగిదినున్నయంగపు
సప్పమ్మున్ గాంచిహరుఁడు జాడ్య పరీతం
బిప్పాము హరిపూజకు
నొప్పనిగతిదోఁచు వన్నె దూషింపంగన్ ॥ ౧౯
వ॥ అని యద్దానితో నిట్లనియె॥
క॥ ఉమ్మలికమిట్టులో నా
గమ్మా? నీకేలకలిగెఁగడు కోపము బల్
కెమ్మటలు గ్రమ్మ సారెకు
"హుమ్మ్" మ్మని బుసఁగొట్టెదేటికో చెప్పుమనన్ ॥ ౨౦
శా॥ ఆనాగమ్మిటు చెప్పఁగాఁదొడఁగె దేవా? శ్రీహరిన్ మిక్కిలి పూ
జా నైవేద్యములా హరాత్ములు నా సవర్ణ్యమ్మునన్ యరుంధంగను
త్థానైకాదశివచ్చుచున్నదనుచున్ దద్దీక్ష బ్రసంగించు నా
యీనాదున్ విసినంత నాదొడవె నెంతే నాదు శీర్షమ్మునన్॥ ౨౧
ఉ॥ ఏమనియందు రేని యతఁడెంతయుఁ బూజ్యుఁడె యౌను గాక వి
ద్యానుహానీయు లెల్లరును నర్చితుఁగా నొనరింతు రీగాక మా
కామయసంవిధాతయతఁ డెట్లు తనన్ హరిపూజకొప్పఁగాఁ
బోము భవత్సమీపమునఁ బోచ్చెము మానివ దంతు నింతయున్॥ ౨౨
క॥ హరి నాగభూషణులకున్
బరస్పరము మైత్రియునియు బాగుగ నాయం
తర మెఱుఁగుసైరి మా కా
హరిసైఁపఁడు కాళియూహింపఁడఁ చినకితనన్ ॥ ౨౩
శా॥ మా చుట్టంబగు కాళియాహిశిరముల్ మర్దించుటే కాక నా
ట్యాచార్యత్వమదెల్ల నయ్యెడల నే వ్యాపింపఁగాఁ జేసి "పో
నీచా? యీయము నాసరిన్ విడిచి భ్రమందింతుర్ జుమీ? యెన్నఁడే
నీ చెంతన్ గనరాకుమీ?" యనునె? మమ్మెసింగనం బోలదే॥ ౨౪
ఆ॥ వె॥ బురదలో స్నాటనటు సరిపోయెఁగాని
మాయురగజాతికంతొక్క మహితుఁడేని

పాదతాడనములనట్లుపడియు శీర్ష-
మొత్తిబ్రిదుకునె? యటుబోఁద నేమిమైన॥ ౨౬

చ॥ అతని శిరమ్ముపైని హరియంఘ్రులు నిల్పినటించెఁగానిప
ద్ధతి యదిమారునెల్లరకు నాతనికింబలె సంఘటించె శీ
ర్షతలము మూడుమారుకడుభరమ్ముగఁ దత్పదయుగ్మమెల్లము
ద్రితము యొప్పుచున్నదియొ తెల్లము నాగులకెల్ల నల్లఁగన్॥

చ॥ అనపుడు నాగభూషణుని కక్షగనుండిన సూర్యుఁడెంతయుం
గనలియు లోనడంచుకొని క్రమపచో విభవంబెలర్ప ని
ట్లను నిదిగో ప్పతప్పునుమి? యాహరిమీకొలమందొకానొకం
డనఁదగువానికిన్ సలుపు నాయపకారమిటన్ గణించుటల్॥ ౨౭

చ॥ ఎవనికిఁగాని యెన్నఁడును నెవ్వఁడు సత్కృతి సేయకుండు వాఁ
డవని వినంబడండు, యపుడప్పుడటుల్ ఘటియించువాని క
ట్లవమతివాఁడొనర్పుటకునై పలుహేతువులుండితీరు నా
యవమతిజాతికంతకును నబ్బినయట్లు తలంపఁగూడునే॥ ౨౮

క॥ అదికారణముగఁ బుణ్యా
స్పదమగు సత్కృతికి నడ్డునల్పి వృథాదు
ర్మదము వెలార్చుట తగునే?
సద్రగణులు పుల్చునట్టి సదనములయ్యున్॥ ౨౯

క॥ ఇప్పగిది హరుని యంగపు
సప్పమ్మును మందలించె సత్సేవ్యంబై
యొప్పారు సూర్యుఁడింకొక
సప్పము తలమెత్తి యంతు సలుపకయుండన్॥ ౩౦

మ॥ హరుఁడాశ్చర్యపరీతుఁడై మనమునం "దారౌర? యేపాటిదీ
యురగంపుంబురువట్టి (శ్రీ)హరికిరీటోర్వీ దోకియైయుంతగా
నలవన్ సాహసమట్లుగల్గు? నిటసాహాయ్యంబు చేకూర్చె నెం
పరిలోలోనునరించి దీనికిఁబ్రజాప్రకత్వమున్ గూర్చెడిన్॥ ౩౧

ఉ॥ అట్టి ప్రబుద్ధుఁడిం దెవఁ" డటంచుఁ గనుంగొన వీరభద్రుమో
మట్టికళంకమున్ దెలుపునట్టిదియై కనుపట్టె శూలియు
ప్పట్టున దివ్యదృష్టిఁ గని భద్రుఁడ దే మొదలంతరంగమున్
బెట్టఁడు విష్ణుపై; మిగుల ద్వేషమె చూపఁగఁ డంగు నిచ్చలున్॥ ౩౨

ఉ॥ దక్షుని దుర్మదాంధ్యము వదల్పఁగ వీఁ డనేక స్వేదజంబుగా
నాక్షణమందు నాహృదయమందలి తీవ్రతఁ బట్టి పుట్టఁగ
చ్ఛిక్షకుఁ డేగి యయ్యెడ లశిష్టులఁ గూడఁ బరాభవించెఁ బ
ద్మేక్షణుఁ గూడ నీఁడచట నింపుక యుగ్ర గణేంద్రుఁ డక్కటా॥ ౩౩

ఉ॥ ఆతఁడు నన్నుఁ జూచి కనుసన్నలఁ బ్రగ్ రయమ నాఁగి నీని దు
ర్నీతికి నైఁ చెనా సయిచు నేరుపు నీఁ డిటులెఁగఁ దుబో త్రిగాఁ
గాతఁ డాతఁడుం చుమదిఁ గన్గొని తన్మహిమానుభావ వి
ఖ్యాతులు లెక్కపెట్టకి సికారమొనర్చఁగ నెంచు మూఢ్రత॥ ౩౪

తే॥ గీ॥ ఈయనాత్మజ్ఞుఁ డెప్పుడో యీశ్వరీ స్వ
పమ్ములకుఁ జేసె దుర్బోధ చనవు మిగిలి
ఇవి నమ్మంగూడ లెక్కింప కింపనోకని
బైకి లేపి ప్రేలించు దుర్భావనములు॥ ౩౫

ఉ॥ ఏమఁట? చెప్పవాఁడవఁట? యెల్ల జగమ్ములనేలు శ్రీహరిన్
ధ్యానమొనర్పఁడంచది సదస్సభిలమ్ము వహించి పల్కెబెట
ద్దానికి నమ్మఁడుంగ మునుఁ దాల్చి నాగ మొకంటి పారక
బౌనఁట? యింత కన్నఁ గలదా? యిల దారుణ సాహసంబహా॥

తే॥ గీ॥ వీరభద్రుం డొకించుక ప్రేరణంబు
చేసినేయన్మ హరిపయి నీసుకతన
నంత మాత్రన నామాటకడ్డు చెప్పఁ
దలఁచు పాటిదె యీ హాలాహలపుఁ బురుషు॥ ౩౬

చ॥ అనితనయాంశమై హరికి నర్చలొనర్చి తదీయ తత్త్వమె
ల్ల నెఱిఁగి దీర్ఘజీవియగు లాగున దీవనగాంచి పొల్చు నా
హనుమయు గానమున్ వినఁగ నయ్యెడ నుండుఁ బెఱింగి చెప్పమో

యనఘ? హరింగురించి మునయజ్ఞుల తిక్క లడంగునట్లు చ్చటల్ ॥ ౩౮
మ॥ హనుమంతుండది యాలకించి వినఁడయ్యా? సర్ప రాజుల్ మహా
ఘనుఁడాతండొకనాఁడు మున్ను తనిమీఁ గట్టన్ బ్రియత్నించి వం
చినకిన్కన్ దనుజేంద్రపుత్రికుఁడాగన్ బ్రేరేఁపఁగా మరాఁగివి
చ్చినదన్ జచ్చినదిన్ సమస్తమును నేఁజెంతన్ విలోకించితిన్ ॥ ౩౯
ఉ॥ అంగన "సర్వజాతిపయి నాహరికిన్ గన" లంచు మీరు మీ
స్వాంతములన్ దలంచుటది చాలఁ బ్రమాద; మెవండుగాని దు
శ్చింతతనొద్దకున్ జెఱుపు చేసెడి జంతువులన్ సహింపఁ డే
మంతు లెఱుంగకుండిన యమాయికులన్ వధియింపఁ డెన్నఁడున్ ॥
శా॥ మీలోన త్తము లెందఱో కలరు నెమ్మిన్ వారిఁ బూజింపదే?
పూలుం బత్తిరి గూర్చి లోకము; జగంబున్ దుష్ట పరాఁ జేయుచు
న్నీలవ్యాఘ్రంగలవారి నో? లగుడముల్ చేఁబూని మర్దింపఁగా
నాలోచింపుచునుందు రెవ్వరయిని దా మూర్ఖాలగోపాలముల్ ॥ ౪౦
క॥ కావున గోపాలుండటు
మీ వానిన్ గావి యణఁచు మింపమిత ప్పే?
యీవిష్ణువు దుష్టులనిం
కేవారిని సైఁచె మీర లెఱుఁగరె? నాగుల ॥ ౪౧
తే॥ గీ॥ శిష్టరక్షణమును దుష్టశిక్షణంబు
నతని కృత్యమ్ములగుట మీయందె కాదు
ఎవరియందైన దుష్టుల నేరి శిక్ష
సేయు శిష్టుల నెలమిఁ గైసేసి ప్రోచు ॥ ౪౨
ఉ॥ "వాలినిజంపె నాతి"డని వాలముగిల్గిన యస్మదాదులా
శీలలనామనోహరునిసేవను దూఱుట లేదు, వాలి దు
శ్శీలము వాలిజీవము నశింపఁగఁ జేసెనెకాని యాతనిన్
గూళతనాన రాఘవుఁడు కాల్పఁడు ప్రాజ్ఞులు మీరెఱుంగరే? ॥ ౪౩
శా॥ మీజాతిన్ గడుఁ బ్రాజ్ఞులెందఱో మహామేరు ప్రకాశుల్ గలా
రోజన్ వ్యాకరణంపు భాష్యము నెవండో కాదు మీచుట్టమే

రాజద్రోహక సహస్రవాగ్లహరిపర్వన్ జేసి నిర్మించె మీ
యోజాడ్యమ్మతఁడాలకించునెడ "హీం?హీం?" యంచు గర్జింపఁడే॥

ఉ॥ ప్రాజ్ఞత లేనివాండ్రు రకపాప్రిజ్ఞులు నాంతెఁ దలల్ గడల్చుచున్
విజ్ఞులు సెప్పు వాక్యములు వేగిరపాటున నవ్వుచుందు ర
ల్పజ్ఞత కిద్ది యేగుఱుతు భావిసమస్తమెఱుంగు నట్టి స
ర్వజ్ఞుని మాట "కా" దనఁగవచ్చునె? యించుక జ్ఞానమున్నచో॥ ౭౬

తే॥గీ॥ జ్ఞానలవదుర్విదగ్ధతాధీనులైన
మిమ్ము వంటి యల్పజ్ఞులహమ్ము పూని
సల్పు దుష్కార్యములఁ జేసి జాతికెల్ల
వచ్చు నయశంబు ప్రాజ్ఞులవలనఁ బోదు॥ ౭౭

మ॥ హానిమీలో నెవఁడో యొకానొకని మాద్యచ్ఛిద్రు వర్ణించి మేల్
తెరువున్ జూపిన యంత వాతని పయిన్ ద్వేషించి దూషింతురే?
సరి? లేదింతయు మీభుజంగపతి తాఁ జర్చింపలేఁ డొక్కొ? త
చ్చరణమ్ముల్ భజియించు నిచ్చలును దచ్చాయాకృతిన్ బొందుచున్

ఉ॥ అల్ల భుజంగరాట్టునకు నంతరముండదె? మీకు సుంత; మీ
యుల్లములందుఁ జూచికొనుఁడూరక శ్రీహరిపై నవాచ్యపు
ప్రల్లదముల్ లిఖింపకుఁడు భావభవారివచింపు చో నప్పు సం
ధిల్లు ముదమ్ముతో వినుఁడు ధృష్టత మానుఁడు పూనుఁడీనుడుల్॥ ౭౮

ఉ॥ నావుడు మున్ను లేచు నలనాగమిటుల్ వచియించె జాతిలో
నేవగ నెవ్వఁడో యొకని కెవ్వఁడొ తానపకారిగఁ బరీ
భావముతక్క వారలకు బట్టవటంటివి మున్నొకండు భూ
దేవుఁడు నీవు సల్పు నుపదేశమెఱుంగక మున్ను మోఁదఁడే॥ ౭౯

శా॥ ఏదో కొండొక నాగమాతని సతిన్ హింసింపఁగా జచ్చియా
మీఁదన్ దత్సతి చల్లగా బ్రతికె నామే లేనిఁ జింతింపకా
భూదేవుండు పఠింపఁగాఁ దొడఁగెనమ్మోం బోట్లనెల్లన్ జాఁరిన్
వేదాంగమ్ములు వేదముల్ సదివి యవ్విప్రుండు నప్రాజ్ఞుఁడే॥ ౮౦

చ॥ ఒకనికతాన నాత్రిమెయి యుల్లము నుండి మదీయజాతికిం
తరునతఁ డొల్లు శత్రువయిత్గ్ఞతఁ గూంను చరించె నట్లి యో
మొకని నికారముల్లముల నూనెదమెల్లర; మూనియూవారి
ప్రకట తరాంఘ్రిపూజలకుఁ బాల్పడమిందొక దోసముండునే?॥

చ॥ ఇటు కటురీతిగాఁ బెనఁగు నిట్టలపుం జెనుపాముసేయు దూ
రటనము సభ్యులెల్లదుభరమ్ముగ రోసిరి వాయుసూతియు
త్కటరుషుఁడయ్యె, నయ్యెడలఁగాలగళుండు నిజాశ్రితాళి లం
పటహృదయుండు భక్తజనమంతుని వారణఁ జేయఁ డిట్లనున్॥ ౧౨

చ॥ సతతపురాణ సూరిజనసమ్మతికింగుసుసైనఫక్కి మీ
కితిపుపదేశముల్ సలిపెనీహనుమంతుఁ డమంతుభావ సం
గతిఁ జనుటొప్పు సర్వజనకాలుని నీవనినట్టి విప్రిక్
క్షితిసురుఁ డొక్కరుం "డిట్టులు సేయుట తప్పు"సి మందలింపఁడే॥ ౧౩

చ॥ కావున నా యుదాహృతిసగైకొనికాళియుఁబట్టి మీరలా
శ్రీవరుపై దురాగ్రహముచేకొని క్రమ్మనుట చెడ్డతప్పు, లో
కావనశీలుఁ డాహరి మహామహిమంబు నెఱుంగశక్యమే?
మీవలెఁ బన్నతో్రివలకు మేకొనుదుర్విషజాతికెమ్మెయిన్॥ ౧౪

తే॥గీ॥ అంతఖండితముగఁ జెప్పహరునిగూడఁ
జనవునన్ జేసి యాసర్వజదుఁడు గణన
సల్పకేమేమొ మోగుచు జాతికెల్ల
మచ్చరముగల్గఁజేయు నమ్మాడ్కినుండె॥ ౧౫

కం॥ అంత హనుమంతుఁడను నో
మంతుహరా? సాంబ? నీదుమహనీయకృపా
గంతురితైశ్వర్యధురా
వంతము లీపాము లరకవంగునె? నుడులన్॥ ౧౬

శా॥ పరిత్యక్తమ్మనఁగాని లోఁగ రిల నప్రాప్తుల్; హరిందూజని రో
కాత్యాయన్యధినాథ? నీద్వదీన వేడ్కల్ దృశ్యమానట్లుగాఁ

బ్రత్యేకించి ప్రదర్శనంబొనరుప౯ బాల్యాలుటల్ మాని యీ
వ్యత్యస్తోక్తులువీడి శ్రాఁగుపడి సంభావింతు రయ్యుద్యతు౯॥ ౫౮

ఉ॥ ఔ ? నదిబాగు బాగగు నయె నాహనుమంతుని మాటకు౯ శివుం
డా నగజామనోహరుని యంతరము౯ గని పెట్టి వెంటనే
ధీనిధి నందికేశ్వరుఁడు తెయ్యతకత్తక యంచు మర్దల
ధ్వాన మొనర్చె దిగ్గజవితానము గుండెలు గూడ "ఘు" ల్లనన్॥ ౫౯

ఉ॥ నాందిపఠించె సూచన గనంబడెఁ జెన్ శిశుపాలదుర్వచః
క్రందనముల్ వినంబడిన కైవడి సభ్యులకెల్లఁ దోఁచె న
స్పందయశుండు ధర్మజుఁడు శౌరికి నర్ఘ్యమొసంగు సత్కథా
చందనవల్లికా కుసుమసౌరభసార భరంబు వెల్వడె౯॥ ౬౦

(ఇది ప్రస్తావన)

# పాండవ రాజసూయము

(అంత సహదేవుఁడు సాట్టహాసముగాఁ బ్రవేశించును)

సహ॥ (శ్రుతి నభినయించి)

శా॥ నాకుం బీచరణంబు నానితలపై వర్తింపఁగాఁ జేయుఁడా
నీవై నీసహదేవుఁ డెవ్వఁడు వృథాహేయమ్ములన్ గూసి స
ర్వావేయున్ జగదీడ్యు గోపతిని సత్యాలంబి నర్ఘ్యప్రదా
నామాన్యుండని ప్రేలునో మరల సవ్యాజాంతరంగమ్ముతో ౧

శిశుపాలుఁడు॥ (ప్రవేశించి సవైలక్ష్యస్మితముతో)

మ॥ మరలన్ జెప్పినఁగాని నీచెవులకున్ మామాట విస్పష్టమై
చొరబోదా? కృపగాసుతుబలెన్ జూపుల్ చెవుల్ నీకు మం
ధరభావంబు వహించెనోటు? మరలన్ నాకృత్తు నట్లైన నీ
చరణం బెట్టివొ? చూపు; నీచరణనాసారంబు వారించెదన్ ౨

సహ॥ (సక్రోధాట్టహాసముతో)

మ॥ మరలన్ బ్రేలుచుఁటంటి ప్రేలుము జగన్మాన్యున్ మునిద్వంద్యు న
ధ్వరరూపున్ హరి నే తదన్యునిగ; నీతప్పుం బ్రలాపమ్ము రూ
పడ నీమస్తక మస్మదీయచరణధ్వస్తమ్ముగావించి నిన్
బురికొల్పన్ బ్రయతించు రాజులకు నుద్బోధంతు సద్బుద్ధులన్ 3

శిశు॥ (కొండొక సమీపించి)

మ॥ ఇదిగోఁ జక్కఁగ విన్ము చెప్పెదను నీ గీనింపు పేరోలగం
బెద నింతేసి గణింప కొక్క చెనఁటుల్ హీనుల్ దురాచారు ను
ర్మదు గోపాలకు నగ్రపూజ్యునిగ సంభావించినా రిప్పుడే
మదితో కోపవచియించు మాటలపయిన్ మోమోటమున్ జూపుదున్॥

క॥ మరలఁ జెప్పెద నిట్టుల్
మరలఁ మరలఁ వచింతు మరలవచింతుఁ
మరలఁ మరలఁ మరలఁ
మరలఁ వచియింతు నీకుమగఁటిమి గందుఁ॥ ౫

సహ॥(తీవ్రకోపముతో నెడమకాలు పైకెత్తి కుడికాలుతోఁ జోవుచు)

మ॥ ఇదె; నీనాలుకఁ జీల్తు నిద్దిగో? శిరం బీకాలమర్దింతు దు
ర్మద మాటింతు మహాకృపూజ్యు నవఁదుఁ మాందుండిటుల్ పేలుటల్
వదలింతుఁ దులువా? యసంబలువు నీ వాచాలకత్వమ్మిదే!
తుదముట్టింతు జగజ్జనార్చితుఁడు నిందింపఁ జెట్టుఁ జూతుంటరీ॥ ౬

(అంత ధర్మజాదిపాండవులను భీష్ముఁడును బ్రవేశింతురు)

ధర్మ॥ (సహదేవుని మధ్యేమార్గమున నాపి నెమ్మదిగా)

ఉ॥ ఎంతయు శాంతభావమున కిక్కవునాఁదగుసేకు నింతగా
స్వాంతము మాఱ్పు చెందుటకు శౌరినిరాకరణంబు హేతువా
ఔంతు నతేనియుఁ మనకు నెఁమకుఁ గోపము పిల్చినట్టి భూ
కాంతులమీఁద; వారొకటఁ గష్టపుగవ్వథ మూనిరేనియుఁ॥ ౭

తమ్ముఁడా? వారతిథులు, మన మాతిథేయులము. కావున శాంతింపుముఁ (శిశుపాలుదిక్కు) రాజవరా? నాయీమాట లాలింపుము.

ఆ॥ వె॥ సకలధర్మవేది ..హ్నవీపుత్రుని
యనుమతమునఁ జేసి యర్ఘ్య మచ్యు
తున కొసంగినార మనఘ! యెందులకయ్యా?
యుఱక దూఱఁదొడఁగి తోర్పువిడిచి॥ ౮

శిశు॥ [ఎక్కసక్కెముగా]

ఉ॥ చాలునుజాలు గొల్లసకి సత్కృతిఁ జెప్పెడి భీష్మ తెల్వి, నీ
బాలిశతాపరిసంగమును; బార్థివులెల్లగు నిన్నుదారస

చ్ఛలుసిగా గణించి యిటఁజేరినదానికి బుద్ధిచెప్పి తే
గోలయు నీవొనర్చుపని కూడదునా కెద సమ్మతించునే?॥

(కోపతిరస్కారములతో)

శా॥ వాచాదత్తను రుక్మిణింగొనియె న న్వంచించి యీగొల్లవాఁ
డీచౌర్యమ్మును భీష్ముఁ డేగతిని సత్కృత్యమ్ముగాఁ జూచెనో?
ఛీ? ఛీ? యీసభనుండఁగూడదు యశశ్శ్రీమానధన్యుల్ నృపుల్
కాచంబుల్ మణిగాగణింతురట సత్కారంబెవండొప్పెడిన్॥

(అని మరలిపోవుచు) ఓహో! మానమహితులగు నో రాజకుమారులారా!

శా॥ జారుల్ చోరులు బ్రహ్మవేత్తలిచటన్; సత్కారమవ్వారికే
ప్రారంభంబున నయ్యెడిన్ దదితర ప్రాజ్యావనీపాలకుల్
గారగ్రిర్వ్యలు, తాతగా రిటులువల్కన్ మన్నలాలింత్రు, మీ
శూరత్వమ్ములు కాల్పనే? కదలుఁ డిచ్చోనిల్వ సిగ్గయ్యెడిన్॥

(అని తొందర సభవిడిచిపోవుచుండఁగా)

ధర్మ॥ (వెంటఁజని సగౌరవముగా నాపి)

ఉ॥ ఏటికిఁ దత్తఱపడి నృపేంద్రులకెల్లఁ గుర్ల్ మనమ్ములన్
గాటపుఁగోపముల్ రగులఁగా గమకించెదు నిల్వుమయ్య? యే
పాటియుఁగాఁడు కృష్ణుఁడని పల్కితి వందునుకూర్చి యీసభా
వాటమునన్ విచారణము ప్రాజ్ఞులచే వినవచ్చునచ్చుగన్। ౧౨

నీవాదమే ప్రాజ్ఞసమ్మతమగునేని మాయొనర్చిన తప్పిదము సవరించుకొందుము. లేదా? నీవేని యిటులొనర్పవచ్చును. కొండొక కోప ముపశమింపుము.

భీష్మ॥ (సమందస్మితక్రోధముతో) ధర్మజా! యేమిటికవ్వాని నట్లు బతిమాలెదు.

చ॥ ఎఱుఁగునువాఁడు కృష్ణు జగదీడ్యతఁ; సత్త్వపరాక్రమాదికం
బెఱుఁగు, నృపవ్రజమ్ములకు నెల్ల నసూయజనింపఁ జేసినన్

బోరిఁ గొనవచ్చునంచు మది బోలేఁడు కోరిక వానికున్న దీ
శ్వరుని త్రివిక్రముం జెనఁకువాఁ డెవఁ డీనరపాలపాళిలో॥ ౧౩

అంతటి సురదృష్టవంతుం డెవ్వాఁడేని యున్న "సహేంద్ర తక్షక" న్యాయమ్ము ననుకరింతురు, నీవీశూరమ్మన్యు నేలయనునయించెదవు?, వీఁడు నీవంటివారి యనునయమ్ములకుం దగఁడు విరమింపుము.

శిశు॥ (పండ్లు గొఱుకుచు)

శా॥ ఏమో? పిచ్చి లెదు నీకతానఁ జెడె నేఁ డీ రాజసూయంబు; నీ
మోమోటమ్మునఁ గాదె గొల్లని నొగిన్ బూజించె నీ తాఁతేఁడు; శౌ
ర్యామేయుల్ జగదేకధన్వులు యశోనంతుల్ ధరాకాంతు లీ
సామాన్యార్చకు సైఁ మెట్టు లరకే? చర్చించి వారుత్తువే॥ ౧౪

భీష్ముఁడు॥ (శిశుపాలుని కుత్తరమీఁబోఁగా)

సహ॥ (భీష్ముని సగౌరవముగా వారించి) తాతా? యీపశుప్రాయుం గుఱించి మీ రించుకయుఁ బ్రత్యుత్తరమీకుండ విదెమిమ్ము భ్యర్థించెద, వీనికిం దగిన ప్రాయశ్చిత్తమ్మునకెల్ల మదీయ వామచరణమే పూఁటపడియున్నది. (శిశుపాలుని దిక్కు మొగమై మండిపడి)

మ॥ పరమాపాత్రశిరోమణీ? త్రిజగతీవంద్యుండు కృష్ణుండు భూ
వరవర్గమ్మున నగ్రపూజ్యతకు నై పాత్రుండు గాఁడేమి? నా
చరణా బీనుడి పిల్లునీకు నిపుడే సద్బుద్ధి చెప్పున్ శిరో
భరమల్లనంతనదీటి బాగుపడెనో వాచాటవారాగ్రణి? ౧౫

(సభ్యులకెల్లఁ దనయెడమకాలిం జూపుచు)

శా॥ ఈవృక్కుండవె కామసూ? యిచట నింకే పార్థివుండేని యీ
శ్రీవాసార్చన మేవగించునొ? యిదే శీర్షంబు మద్వామపా
దావాసంబగు వాని, దం చెఱుఁగు మారా! భీష్మునల్లంత వా
"దేవ కార్య" మనన్ యజించితిమి నీవేపాటి? మూర్ఖాగ్రణీ? ౧౬

(తెరలో)

శా॥ మేలోహో? కడుమేలు? మేలు? త్రిజగన్మిత్రుండవై తీవు నిన్
బాలన్ బూజనమొనర్పవచ్చితి మిదే పూజార్హా దాశార్హా నీ
వాలోచించితి వృద్ధసమ్మతిగ నీ కాయుర్యశో ధీ బల
శ్రీలెల్లప్పుడు వృద్ధిఁ జెందుత జగత్క్షేమంబు దైవారఁగన్॥ ౧౭

(సహదేవునిపై పుష్పవృష్టి గురియును)

నారదుఁడు॥ (పటాక్షేపముగాఁ బ్రవేశించి)

ఉ॥ చక్కని కృత్యమున్ సలిపి జన్మము సార్థకమై ఫలించు స
త్ఫక్కి నిద్రోక్కి తీవు కలవర్ధన! యో సహదేవ? శౌరికిన్
ద్రొక్కనికట్టిఁడున్ జనులు నాకుల నా ప్రియగల్గియున్ మృతుల్
నిక్కము చెప్పితిన్ వినుము నీహరిభక్తికి సంతసించితిన్॥ ౧౮

[నిష్క్రమించును]

(తెరలోఁ గలకలము)

ధర్మ॥ (విని భీష్మునుద్దేశించి)

శా॥ తాతా? కంటివె రాచమండలము వారాద్యప్రతిసంతానవి
ఖ్యాతంబై మఖవిఘ్నమున్ సలుపఁగాఁ బెన్నోర్లతలన్ మ్రోఁగుచున్
దోతేరంజెసిఁ జేదిభూమిపతికిన్ ద్రోహంబు; నేమందువి
వీతిహా్రిసల మొట్లు శాంతిగనునో? యుక్తైకచారింపవే॥ ౧౯

చ॥ పిలిచినవచ్చి రెల్ల పృథివీపతు; లందఱుఁ బూజనీయుల
న్వల శిశుపాలు హేతువున వైరము చేతురు, నారసెంతగా
నలిగిన నాతిథేయులకు నల్గుట యుక్తముగాదు శాంతికిన్
గలతెఱఁగూహ చేసి మఖకార్యసమాప్తికిఁ ద్రోవచూపవే? ౨౦

భీష్ము॥ (నిర్లక్ష్యముగా)

ఉ॥ వింటిని చైద్యునంతగొని వేమఱులట్టులు ప్రేలుచున్న యం
తుంటరి రాచమండలపు దుర్వచనమ్ములు; కృష్ణసింహ మొ
ప్పంటికి నిద్రమేల్కనునొ? వాగెడి నీభషకంబులంత కా
దంట యొకింత గర్జిలిన తోకముడిచి సకలంబు తగ్గడిన్॥ ౨౧

శిశు॥ (స్వధైర్యస్మితముఁతో) ధర్మజా నీతమ్ముండు పసివాఁడనియు నీతాత ముసుకండనియు నీ రెంతనో గుచేసికొన్నను మామనమ్ముల కంతగా నొప్పితగులుటలేద నీయందీరాజలోకమెల్ల స్నిగ్ధమ్మగుటకుఁ గతంబు నీధర్మవర్తనంబ కాని, నీతమ్ములబలపరాక్రమమ్ములుగావు, సకలరాజలోకవిశ్వాస్యమ్మగు నీయోగ్యతాలతకీభీష్ముండు వేలుపుగువై మఖవిఘ్నమ్మాపాదించుచున్నవాఁడు, (భీష్ముదిక్కై)

ఉ॥ ఏనొకబ్రహ్మచారినని యెంతయుఁ బొంగెదు నీదువర్ణితా
ఖ్యానము మండతాప్రభవముం జెదలం జెదమేము ధర్మవి
జ్ఞానము దంభమాత్రమధికమ్ముగ నిన్ను నుదూఱుటేల? నీ
వీనలినాక్షుఁ బూజ్యుఁగ నేగతిఁ జెప్పితి నాకుఁ జెప్పుమా॥ ౨౨

(కేలనిర్దేశించి) ఆ రాచమండలముం దిలకింపుము.

శా॥ ఆం దేరాచకొమారుఁబోలఁగలఁ డీయబ్జాక్షుఁ డైశ్వర్యపుం
సందర్భమ్మున; శౌర్యధైర్యగరిమం జాతుర్యసౌందర్యసి
ద్ధ్యందఖ్యాతివిశేషసంపదల; నప్రాజ్ఞుండవై యిందఱిన్
నిందింతే? కడువృద్ధమూర్తివని మన్నింప్రతేమి భూపాలకుల్॥ ౨౩

సీ॥ ద్రోణునికన్న నాద్రోణాత్మజునికన్న
దుర్యోధనునికన్న ద్రుపదుకన్న
కర్ణునికన్న నకాంభోజపతిభుకన్న
భగదత్తుకన్న నప్పాండ్యుకన్న
భీష్మకుకన్న నవ్విరటుకన్నను మ
ద్రపతికన్న సింధుభూపాలుకన్న
భూరిశ్రవునికన్న భూతగేశ్వరుకన్న
నేకలవ్యునికన్న నెవరికన్న

తే॥ గీ॥ మఱియు ద్వైపాయనునికన్న మహితశక్తి
నైన నీకన్న నాకన్న నన్యుకన్నఁ

కృష్ణుఁ డేపాటివాఁడని కేడఁలి యర్ఘ్య
మీయఁ జేసితివోయి గాంగేయ? నీవు॥ ౨౮

అదియటులుండె, ఇంతవఱ కీగోపాలుండొనర్చిన మహాకార్యము లెయ్యవి?, స్త్రీఘ్నుండును, గోఘ్నుండును, కృతఘ్నుండును, నగువాని కగ్రపూజ్యతయెట్టిది?, ఇఁక వల్మీకమాత్రమ్మగు నగమ్మెత్తుట కేవలగతుపాత్రవగు నీకు నాశ్చర్యజనకమయ్యె బాహుబలాఢ్యులగు భూపాలుర కట్టిదిగాదు, పైఁగా నితఁడు లజ్జావిహీనుండనుట కావంతయు సందియమ్ము లేదు.

శా॥ నాకుం బత్నిగనీయనున్న నృపకన్యన్ దొంగయై కాదె? మీ
శ్రీకృష్ణుండు గ్రహించె నిజమునకున్ సిగ్గున్నదే? యన్యకాం
తాకళ్యాణము లిచ్చగింతురె? యశోధర్మ స్పృహుల్ చేఁదు; నీ
నీకష్టుండెటు పూజ్యుఁడంటి చెపుమా? యీసభ్యులాలింపఁగన్ ౨౯

మఱియు నీపితృకింకర జగదేకవీరుఁడగు జరాసంధు వంచించి భీము చేఁ జంపించిన తెఱంగు శూరలోకదూరంబని నివెఱుంగనిది కాదు, సర్వము నెఱింగి నీ వీపతితగాహ్యనెట్లగ్రపూజ్యుండని స్తుతించితి,

ఉ॥ బాలిశుఁడై నకృష్ణుని సభాజనమాన్యునిగాఁగఁ జెప్పి ల
జ్జాలవమేనిలేక కడుసజ్జనునింబలె ధర్మపన్నముల్
చాలవచించు నీచెఱుఁగసజ్జ లెటాలున నింతలింతలై
చీలని హేతువేమొ? పరిశీలనఁ జేసి వచింపనేర్తువె? ౩౦

భీము॥ (కనులెఱ్ఱఁ జేసి ముందికడి)

మ॥ ఖర? వాచాట? రటద్వృథావదన? నీకాలంబు దాపయ్యెనే
మిగ? మూర్ఖాగ్రణి? యాపగాతనయు పేర్మిన్ సుంత లెక్కింపవ
ధ్వాంతమూర్తిన్ జగదీశ్వుఁ గృష్ణుని వృథాపాపమ్ములన్ గూసె దో
దురితాత్మా? యిదె నీశిరమ్ము గదచేఁ దుర్గంగించెదన్ ప్రేల్మిడిన్
(లంఘించును)

భీష్మ॥ (అడ్డైపట్టుకొని) తండ్రీ! భీమసేన!

మ॥ విపులమ్ముల్ సహజారుణమ్ములు రుడావేశమ్ము కల్మిన్ దప
త్తపనప్రాయములై భవన్నయనముల్ ధైర్యమ్ము మాయించు నే
రిపుభూపాలునకేని; వీఁడన గతప్రీతుండు నిర్భీకుఁడే
విపరీతోక్తులొ పేలుఁగాని నయమున్ భాషింపఁ డత్యంతమై ౨౮

ఉ॥ వీఁడు పరాక్రమమ్మునను, బెద్దయుఁ బేర్కనఁ దగ్గవాఁడు ని
వాఁడిమ గంటిమేని చెడనిచ్చెద వైఖరి కన్యనిమిత్తమున్న దా
జాడ యెఱుంగఁ జెప్పెదను, శాంతివహింపుము మిన్నకుండు మీ
గాడిదనంటి దేహమును గర్నలముల్ బొనరించు టర్హమే ౨౯

శిశు॥ (నిర్లక్ష్యముగా) తాతా? రానిమ్ము, నివారింపకుము,

చ॥ ముదుకఁడ వీవు వాయుజుఁడు ముష్కరుఁ డించుక యస్మదీయ దో
ర్మదము నెఱుంగుఁ గాక వెస మామక శౌర్యదవానలంబునన్
గదయును దానునున్ మిడుతకైవడి మ్రందును గాక యాఁగఁ బో
కెద మఱి వాని కెంతటియభీప్సితమున్నదొ? వీడు చూచెదన్ ౩౦

భీమ॥ (భీష్మునియాజ్ఞపై రోజుచు నిల్చెను.)

భీష్మ॥

శా॥ ఈకష్టాత్ముఁడు నీగదం జెడఁడు లోకేశుండు కృష్ణుండు ప
ద్మాకాంతుండగు మారకుండని మదిన్ దర్పింపు మప్పాటము
న్నాకాశోక్తి స్థిరీకరించె సమయంబయ్యెన్ బడున్ వీఁడు తా
నాకంజాక్షు సుదర్శనంబున శిరంబా మూలమున్ ద్రెళ్ళఁగన్॥ ౩౧

వీఁడు చతుర్భుజుండును, త్రిలోచనుండునై పుట్టి రాసభంబుం బలె నార్చిన నావికృతిస్వరమ్మునకు శంకించి తల్లిదండ్రులు విచారించుచుండ నంబరవాణి యుపశమనవాక్యమ్ములు చెప్పి "వీఁడు బలాఢ్యుండును శూరుండును, ననన్యసాధ్యుండును" నగుననియు, "వీఁ డెవ్వని యుత్సంగమ్మునఁ గూర్చుండ నెడల నీవికృత స్వరూపమ్ము వదలి సామాన్యమానుషాకారమ్ము నందునో వాఁడ వీనికి మృత్యువగు" ననియుం జెప్పెను వాఁ డెవ్వండగునో? యని కనవచ్చిన రాజుల యుత్సంగమ్ములం దెల్ల

పీఠంగూర్చుండఁబెట్టుచుఁ దల్లి పరిశీలించుచుండు నెడలఁ దనమేనత్త కొమరుఁడగు వీనిఁజూడ నొకపరి శౌరియేతెంచె, అంతయథాపూర్వముగ నీతని నాతనియుత్సంగమ్మున నిడుటయు విషమలోచనంబును, నభ్యధిక బాహుద్వయమ్మును, బోయి వీనియిప్పటియీరూపంబు నిలిచె నదిగాంచి తల్లి శ్రీకృష్ణునివరమ్ముగోరి వీనివధింపకుండ ననుగ్రహింపుమనుటయు, నావరమునం దపరాధశతాచరణమ్ము మితిగా నావరంబనుగ్రహించె, ఆయపరాధమ్ములునిండె నింక వీనివధించుటయె కడమ, కావున నీవు శాంతింపుము.

శా॥ నీకన్నన్ బలియుండుగాఁడఁట యన నీనీచుండు నీపై కిటుల్
శ్రీకృష్ణుండిదె నావరమ్ముకతనన్ జేసాచుచున్నాఁడు నీ
వీకాలమ్మున శాంతిమూపు మతఁడే యీదుష్టశిక్షించు దు
ష్పాపుల్ వీనికిఁ గోడుసూపు నృపకుల్ వాపోయి గూపెట్టఁగన్॥

శిశు॥ (వికృతస్మితముతో)

ఉ॥ తాతయు మన్నఁడున్ ఋజువిధమ్మున శాంతినిఁగొంటిరే? ముఖ
ప్రీతులు గొల్చికొంచు రిపువరులు నవ్వఁగు; మేలు? మేలు? సీ?
కాతరులార? మీ బ్రతుకు కాల్పనె? (భీష్మునిమాత్రమే కేలనిర్దేశించుచు) భీమునిమాటలకేమిఁ నీ
పాతకబుద్ధి చెప్పిపశువై ఖరి నిన్ను వధించుటొప్పెడిన్॥ ౩౩

(తెరలో)

ఉ॥ మంచిగఁజెప్పితీవు మతిమంతుఁడవీనదిసూనుఁ డెంతయున్
జంచలబుద్ధియైపలికె శౌరికి "నగ్రసపర్యసేయు" మం
చంచితుఁ జేసెధర్మజుఁ డనర్హునికృష్ణుని గొల్లబోయనీ
వంచకు భీష్ముఁబట్టి పశువై ఖరిఁజంపుటకర్జ మెమ్మొగిన్॥ ౩౪

(సింహనాదము లొనర్తురు)

భీష్ము॥ (వినుటనటించి గంభీరకోపముతో)

శా॥ ఓరీ? రాజకులాధముల్? పలికితిట్లో లిన్ననుం బట్టి క్రొ
వ్వారం జంపుఁడు లెండు మీ శిరములం దారూఢిమత్త్వాద మొ
ప్పారన్నిప్పితి నేల యోర్చెదరు? రండా? భండనోద్యుక్తులై
శూరత్వమ్ములు సూపి రాజకులవిస్ఫూర్తిన్ బ్రవర్తింపుఁడా॥ ౩౫

(శిశుపాలుఁడిక్కై)

శా॥ ఓయీ? మూర్ఖ? జఘన్య? నీయవినీతోక్తుల్ చెవుల్ సోఁచియు
న్నీయుద్రేకము మాన్ప శాంతనవుఁడింతేసం బ్రియత్నింపఁడా
మాన్యయధ్యేయుఁడు నందనందనుఁడు నిన్ మర్దింపఁగాఁ బుట్టినాఁ
డాయజ్ఞేశ్వరుఁ జీరి పోరి [illegible]రుమా? యద్దివ్యతేజమ్మునన్ ౩౬

కం॥ హరియై హిరణ్యకశిపున్
హరిణము బలె నడఁచె నరవరాకారమునన్
బొరిఁగొనె రావణు నవ్వఁడా
పరమేశుఁడు శౌరి నిన్నుఁ బట్టి వధించున్॥ ౩౭

(తెరవంకఁ దిరిగి)

ఓహో? స్వశక్తి పరశక్తి జ్ఞానశూన్యులగు నోరాజన్యకీటములారా?

శా॥ మీలో నేరికిఁ జావు దాపగునొ? హార్లింగాలముం బోలెనో
పాలుర్ జీరి పరాక్రమింపుఁడొగ జీవభ్రాంతిసుం వేసియున్
వాలాయమ్ముగనున్న రాణ్మరులా నైపేసి వీక్షింపకుం
డోలిన్ దెల్పితిఁ గృష్ణుమార్కొనిన నాయుర్భాగ్యముల్ రూపఱున్

శిశు॥ (సాధిక్షేపముగా) తాతా? యిటుచూడుము

చ॥ పొగడెదు సారెకున్ హరిని బూతువిధానఁ బొగడ్తకర్హులై
నెగడెదు రాజులుండ నవనీపతిగాని యనాథుసింతగాఁ
బొగడెద వేటికో? ముదుకబుద్ధికిఁ గర్జము లెట్లుదోఁచు మేల్
మగఁటిమి గల్గెనేని ననుమార్కొనఁ జేటికిఁ గృష్ణుఁడిమ్మెయిన్ ౩౮

(తెరవంకఁ దిరిగి బిగ్గరగా)

ఆ॥ వె॥ రాఁగదోయి? బావ? రారమ్ము నిన్నుఁ బాం
డవులఁగో వధింతు నవనిపతులు
మెచ్చిపొగడ; నర్ఘ్యమిచ్చినందుకు వారి
కిపుడ ఫలముఁగల్గు నెఱుకపడఁగ॥ ౮౦

శ్రీకృష్ణుఁడు— (ప్రవేశించి సభలో)

క॥ అపరాధశతము సైఁచి శి
శుపాలు వధియింతుననుచు సూనృతగతి నీ
కపటాత్మతల్లికిచ్చితి
నపుడు వరము శతముఁనిండకయ్యె దోసఁగుల్॥ ౮౧

ఇపుడు నూఱొకటవ యపరాధమ్మున కీజనుండారంభించె. జగ
ద్ద్రోహపాతకపరాయణుఁడగు నివ్వానినిఁక సైఁచుట పాడిగాదు (రాజుల
నుద్దేశించి ప్రకాశముగా)

ఉ॥ ద్వారకగాల్చె బభ్రుప్రమదన్ హరియించెఁ గట్టిపెట్టె నీ
ధీరహితుండు మున్ను వసుదేవుని యాగతురంగమంబు; దు
ర్వారము లెట్టివేని యపరాధములిట్టివి సల్పె వీనిపైఁ
గారవమూనటఁ జేసి యలుగన్ వరమిచ్చిన తల్లికిచ్చితిన్॥ ౮౨

ఉ॥ ఆవరవర్ణినీసుతకు నప్పుడొసంగితి నావరమ్ము; నీ
చావరుఁడావరమ్మునకు, గల్గఁగఁ జేసె నహంకరిత్వ; మిం
కేవగునన్ క్షమింపవలె నీచెనటిన్; నృపులెల్లరుం గనం
గావలమార్చి భూజనులకష్టము వాయఁగఁ జేయుటొప్పదే॥ ౮౩

(తెరలో)

ఉ॥ నందకుమార? "మేల్బళి"? యనందగు పల్కు వచించితీవుని
న్నందురె? యోగ్యులైన నృపు; లధ్వరమూర్తిని వీడుపీఠిలోఁ
గొందఱుకర్మ్మదుల్ గలిసికూసిరి కూళతనంపుఁగూఁత; లీ
తుంపుడుకున్ హరించుటది దోసముగాదనుమా? రమాధవా॥

కృష్ణు॥ (తనలో) ఇవి పాప్రజ్ఞులగు రాజర్షులపలుకులు వృద్ధసమ్మతమ్ముగ
నీకని వ్వానివధించెదం గాక (ఆకాశమువంక దృష్టినిగిడ్చి)

ఉ॥ రమ్మిటు చక్రరాజమ? పరాక్రమ గర్వితుఁడైన చైద్యమూ
ర్ధమ్మునుహరించి వేగ నిజధామముచేరుము పాప్రజ్ఞరాజులో
కమ్మునకుం ముదమ్మగుతఁ గశ్మలభూధవ వాతికెల్లనుః
ఖమ్ముఘటిల్లుఁ గాక మఖకార్యము నెగ్గుతఁ బూర్ణకామమై॥ ౮౫

(చక్రమువచ్చి శ్రీకృష్ణుని హస్తమున నిల్చును)

శిశు॥ (అధిక్షేపముగా)

ఉ॥ చక్రము గిక్రముం గనివెసం భయమందెడి నాఁడఁగాను నీ
వక్రతమూన్పసిద్ధపడివచ్చితి భీష్ముని మాట పోల్కిగా
సక్రమభంగి నాలమున శౌర్యము చూపివధింతునిన్ను; నీ
విక్రమమంగ గనంబఱుచు వేళయిదే? తడవేలచేసెదో?॥ ౮౬

కృష్ణు॥ (శిశుపాలుదిక్కై)

చ॥ అల తంత్రి రుక్మిణీరమణి నట్లువరించెడినాఁడు నీకుదో
ర్బలముఱఁ జేసి శీర్షపుభరమ్ముడిగింపమి నీకు దుర్మదా
విలత కడుంగడుం బెరిగె వేఁగుఱువట్టిన వానిపోల్కినో
తులువ? చెడంగఁ బేలెదవి? దుండగపుంజెముకూఁత లేడ్వఱుం ౮౭

శిశు॥ (కొందరగా)

శా॥ నీకుం సిగ్గింవమ్మునుం గలదె! మున్నెలున్న యుచ్చోటమ
న్నాకీర్తించిన రుక్మిణీరమణి నిన్నాణాపుఁబెండ్లిం వచిం
తే? కొంకింతయు లేక; నాఁడెనిను ప్రమోదింపఁగ ప్రయాతిక్కంచితిం
గాకెట్లో బ్రతుకంగనేర్చి తిపుడకార్యమ్ము పూరించెదం ౮౮

కృష్ణు॥ (బిగ్గరగా)

చ॥ కనుఁడు నృపాలకుల్ కనుఁడు కశ్మలచిత్తుని మీరలెల్లగున్
గనుఁగొనుచుండఁజం పెద నీకన్ సయిపంబని లేద నన్ను నీఁ

డనుటకుఁగాదు భీష్మునిమహామహులు దూఱినదానికిన్ ఫలం
బునుగనుఁగాక దుర్మదులబుద్ధివిహీనత లింతఁగాఁపుతన్ ౮౯

(చక్రమును బ్రయోగించును— తెరదింపుదురు)

నాందికేశ్వరుఁడు॥ (ప్రవేశించి)

• భరత వాక్యము. •

మ॥ మొఱకుల్ పూజ్యులపై నసూయగొనియున్మాలమ్ముగాకుండు ప్రగా
కురుబుద్ధుల్ కడువృద్ధులాడు పలుకుల్ యోజించి శైశాంద్రుఁగా
విరహింౘ దూఱులు ప్రసంగముల్ జఱపి వన్నెౘ దక్కఁజాకుండ్రుఁగా
కరవిందాసను రాణి తా నిలుచుఁగా కస్మత్స్తనః పీఠకన్॥ ౯౦

(అందఱును నిష్క్రమింతురు)

గద్య

ఇది శ్రీ.....తిరుపతి వేంకటేయమ్మగు పాండవ
రాజసూయమ్మను నపూర్వనాటకమ్మునందు
సర్వమ్మును బ్రథమాంకము.

—• ఫలశ్రుతి •—

మ॥ ఇటు ప్రత్యక్షమొనర్చు నంతయురగంబిట్లౌటకుఁ గొంకియా
కటువాగ్ధోగణి కట్టిపెట్టి యటుపైఁగంజాక్షుపాదార్చనా
ఘటనాతత్పరులైన వారలగతిన్ గాంక్షించి తత్పద్ధతి
స్ఫుటరేఖాకలితోత్తమాంగముగు చుఁ బొల్పారెనాకల్పముఁ ౯౧